IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: BELLAMPALLI
□.□. No. 11 of 2025
in
E.P.No. 9 of 2024
in
ARB No. 271 of 2016
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch.
...Award Holder
AND
Mr. A.KARUNAKAR & Others ...Jdrs
To
NOTICE
Jdr No.3 **DOMAKUNTLA RAJU S/o.KUMARA Swamy, R/o. H.No.12-294, Warangal Road, Huzurabad, Karimnagar Dist.**
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **27.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(By Order of The Court)
Sd/- **SINGATHI RAJESH**
Advocate for Award-Holder, Bellampalli

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: BELLAMPALLI
□.□. No. 12 of 2025
in
E.P.No. 10 of 2024
in
ARB No. 271 of 2016
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch.
...Award Holder
AND
Mr. A.KARUNAKAR & Others ...Jdrs
To
NOTICE
Jdr No.1 **ALUGURI KARUNAKAR S/o. CHANDRA MOULI, R/o.H.No. 11-172, Old Telephone Exchange Area, Huzurabad, Karimnagar Dist.**
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **27.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(By Order of The Court)
Sd/- **SINGATHI RAJESH**
Advocate for Award-Holder, Bellampalli

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★**Wanted Female Accountants,** Qul: B.Com(Accounts), Exp: 2 Yrs in Tally Software, Job Location Karimnagar, Salary: 12K-15K per Month, Negotiable, Interested candidates can send resume: 8977919477 (Whatsup), email: anilcholleti.ca@gmail.com.
NTK-350007

WANTED
Required
IIT JEE FACULTY
MATHEMATICS
& హాస్టల్ కోసం
వంట మనుషులు
(టిఫిన్స్ కావలెను.
SRI KAKATIYA
IIT, JEE, NEET ACADEMY
Raja Talkies Road, Sai Nagar
KARIMNAGAR
Cell: 9010418680, 8008688976

FOR LEASE
★**Available 2 Plots for Lease, 1000** Sq.yards each side by side East & West Facing at Garden Retreat - Mulugu 0.5 Km from Rajiv Rahadhari /Manchirial Highway for Godowns. Interested Contact: 9849014717.
NT-342982

CHANGE OF NAME
★**I Gaddam Devendra Narsayya S/o Narsaiah.** H.No. 3-77, Village & Mandal Veernapalle, Rajanna Siricilla Dist. I have changed my Name from **Gaddam Devendra Narsayya** to **Gaddam Devendar.**
NTK-000

HOUSE FOR SALE
★HNK బాలసముద్రం MLA క్యాంపు కార్యాలయం నుండి ఏకశిల పార్కు 40F రోడ్ నక్కలగుట్ట దగ్గర, N/S రెండువైపులా రోడ్‌లో 333 చ||గ||లలో మంచి క్వాలిటీతో నిర్మించిన G+3 భవనం 7 - 2BHK, లిఫ్ట్, 6 కార్ల పార్కింగ్, బోర్, మున్సిపల్ నల్లా, 24 గంటల నీటి సదుపాయం, లోన్, క్లియర్ టైటిల్, క్లియర్ డాక్యుమెంట్స్‌తో కూడిన గృహం 5.6 కోట్లకు అమ్మబడును. Ph: 9849829719, 9177278386.
NT-950683

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణచౌక్, జూన్ 14: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవనంలో శనివారం నిర్వహించిన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ల సమ్మె సమయంలో వేతనాలు పెంచుతామని వారికి ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళనకు వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సమ్మయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నాయకురాళ్లు రజిత, శారద, లక్ష్మి పాల్గొన్నారు.

డీసెట్ వెబ్ ఆప్షన్స్‌కు దరఖాస్తులు

తిమ్మాపూర్ రూరల్, జూన్ 14: డీసెట్ 2025లో ఉత్తీర్ణులై ఇప్పటి వరకు ఒరిజినల్ ధ్రువ పత్రాల పరిశీలన చేయించుకున్న అభ్యర్థులు డీసెట్-2025 వెబ్ సెట్http://deecet.cdse.telangana.gov.in ద్వారా ఈ నెల 17లోగా వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని ప్రిన్సిపాల్ మొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్), ప్రైవేట్ డీఎల్ హెడ్ కళాశాలల్లో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం 2025-26లో చేరేందుకు సీట్ల కేటాయింపు ఈ నెల 20న జరుగుతుందని పేర్కొన్నారు. సీట్ పొందిన అభ్యర్థులు 21 నుంచి 24లోగా ఫీజు చెల్లించి అలాట్‌మెంట్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత కళాశాలలో అడ్మిషన్ పొందాలని తెలిపారు.

లోక్ అదాలత్‌లతో సత్వర పరిష్కారం

మోటారు ప్రమాద ఘటన కేసులో బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్నజిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా జడ్జి ఎస్ శివకుమార్, తదితరులు

- జిల్లా జడ్జి శివకుమార్

కోర్టుచౌరస్తా, జూన్ 14: లోక్ అదాలత్‌ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాజీయే రాజమార్గంగా ఈ లోక్ అదాలత్‌లను ఏర్పాటు చేస్తున్నామని, వీటి ద్వారా ఇరువర్గాల కక్షిదారులు రాజీ అయి వారిపై కేసులు తొలగించుకోవచ్చని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ, క్రిమినల్ కేసుల పరిష్కారానికి తమ పోలీస్ సిబ్బంది పూర్తి సహకారం అందించనున్నట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు మాట్లాడుతూ, రాజీ ద్వారా సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్‌లే ఏకైక మార్గమని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లలో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి అందరి సహకారం లభిస్తున్నదన్నారు. లోక్ అదాలత్ గురించి వివరించారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా జడ్జి ప్రారంభించారు. మోటారు ప్రమాద ఘటన కేసు లోక్ అదాలత్‌లో పరిష్కారం కాగా, మృతుడి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు, ఇన్సూరెన్స్, బ్యాంక్, ఆర్టీసీ ప్రతినిధులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

3478 కేసులు పరిష్కారం

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లలో 3478 కేసులు పరిష్కరించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేశ్ తెలిపారు. వీటిలో క్రిమినల్ కేసులు 3450, సివిల్ 28, కోర్టుకు రానికేసులు 158 ఉన్నాయి. మోటారు ప్రమాద పరిహారం కేసుల్లో రూ. 1.22 కోట్ల పరిహారం బాధితులకు ఇచ్చేందుకు ప్రతివాద కంపెనీలు అంగీకరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసుల పరిష్కారంలో కరీంనగర్ జిల్లా 21వ స్థానంలో నిలిచిందని తెలిపారు.

నిబంధనల ప్రకారం డివిజన్ల పునర్విభజన

నగరంలో డివిజన్ల పునర్విభజనపై వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కమిషనర్ ప్రపుల్ దేశాయ్

- నగర పాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్

కార్పొరేషన్, జూన్ 14: నగరంలో చేపట్టిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియను నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని నగర కమిషనర్ ప్రపుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి నగరంలోని జ్యోతినగర్, చైతన్యపురి, భాగ్యనగర్, కిసాన్‌నగర్, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ల పునర్విభజనపై వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎవరు నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవన్నారు. బిల్ కలెక్టర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో ఇంటి నంబర్లు తప్పిపోకుండా సరైన వివరాలను అందించాలన్నారు. ఇంటి నంబర్లలో తప్పిదాలు జరిగితే సంబంధిత బిల్ కలెక్టర్లు, ఆర్ఐలపై చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి డీసీపీ బషిరొద్దీన్, ఏసీపీలు శ్రీధర్, వేణు, టీపీఎస్‌లు రాజ్ కుమార్, తేజస్విని, సంధ్య, ఆర్వో భూమానందం, ఆర్ఐలు విజయలక్ష్మి, కిష్టయ్య, హిదాయతుల్లా, సూపరింటెండెంట్ సంజీవ్, టీపీవోలు సాయిచరణ్, ఖాదర్, నధియా, సాయికిరణ్, నవీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో రక్తదాతల దినోత్సవం

జిల్లా ప్రభుత్వ దవాఖాన నుంచి ర్యాలీగా వస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు

సెయింట్ జార్జ్ విద్యాసంస్థలో రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యానగర్, జూన్ 14: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్‌లో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జీ వీరారెడ్డి, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధా, ఆర్ఎంవో డాక్టర్ నవీన హాజరై మాట్లాడారు. రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వలంటరీ రక్తదాతలు, ఆర్గనైజర్లను ఘనంగా సన్మానించారు. రక్తదాన శిబిరంలో వలంటరీ రక్తదాతలు, ఆర్గనైజర్లు దాదాపు 40 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం సిబ్బంది రక్తదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏహెచ్ఎం డీపీవో స్వామి, డీపీఎం సురేందర్, ఐసీటీసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, మెడికల్, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జార్జ్ సీబీఎస్ఈలో రక్తదాన శిబిరం

కొత్తపల్లి, జూన్ 14: కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్‌లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎంజీఆర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సెయింట్ జార్జ్ విద్యాసంస్థల నుంచి సుమారు 31 మంది అధ్యాపకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డా. పి. ఫాతిమారెడ్డి మాట్లాడుతూ, రక్తదానం ద్వారా మరొకరికి ప్రాణదానం చేయడమే కాకుండా మనం సైతం ఆరోగ్యంగా ఉంచడవచ్చన్నారు. రక్తదానం చేసిన అధ్యాపకులను అభినందించారు.

రెడ్‌క్రాస్ సొసైటీకి ఐఎస్‌వో సర్టిఫికెట్

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నుంచి ఐఎస్‌వో సర్టిఫికెట్ అందుకుంటున్న రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి

విద్యానగర్, జూన్ 14: రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కేశవ రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఐఎస్‌వో సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, జూన్ 14: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ పిలుపునిచ్చారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లాకమిటీ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, సమ్మెలో అన్ని వర్గాల కార్మిక సంఘాలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, నాయకులు రాజేశం, శంకర్, రవి పాల్గొన్నారు

కటిక చీకట్లో కలెక్టరేట్ రోడ్

నిత్యం రద్దీగా ఉండే కరీంనగర్ కలెక్టర్ రోడ్‌లో శనివారం రాత్రి లైట్‌లు వెలుగకపోవడంతో కటిక చీకట్లు అలుముకున్నాయి. ప్రతిమ మల్టీప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు లైట్‌లు వెలగకపోవడంతో ప్రయాణికులు, పాదచారులు అవస్థలు పడ్డారు.
-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కరీంనగర్

నమ్మించి వృద్ధురాలి నగలు చోరీ

గంగాధర, జూన్ 14: తాను పంచాయతీ కార్యదర్శిని అని, పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించి గుర్తు తెలియని దుండగుడు వృద్ధురాలి వద్ద నగలు ఎత్తుకెళ్లిన ఘటన శనివారం మండలంలో జరిగింది. ఎస్ఐ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన గోలి వజ్రమ్మ అనే వృద్ధురాలు తన కూతురు ఇంటికి వచ్చి శనివారం స్వగ్రామానికి వెళ్తున్నది. ఆరోగ్యం బాగాలేకపోవడంతో గంగాధరలోని దవాఖానలో చూపించుకోవాలనుకుంది. బస్టాండ్‌లో బస్సు దిగి దవాఖానకు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి, వృద్ధురాలి వద్దకు వచ్చి 'నేను మీ గ్రామానికి వచ్చిన కొత్త పంచాయతీ కార్యదర్శిని, నీకు రూ.4 వేలు పెన్షన్ ఇప్పిస్తా' నని నమ్మబలికాడు. ఫొటో తీసుకోవాలని, ఫొటో తీసే సమయంలో ఒంటిపై నగలు ఉండకూడదని చెప్పగా వృద్ధురాలు తన మెడలో ఉన్న తులం గొలుసు, 12 గురిజల చెవి కమ్మలతో పాటు వెయ్యి రూపాయల నగదు తీసి ఇచ్చింది. దీంతో ఫొటో తీస్తున్నట్లు నటించిన యువకుడు నగలు, డబ్బుతో అక్కడి నుంచి పారిపోయాడు. వృద్ధురాలి రోదనలు విన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు విచారణ చేశారు. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాలు

హుజూరాబాద్ టౌన్, జూన్ 14: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, వాసవీ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్‌కు వాసవీ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమురవెల్లి హరిప్రసాద్, క్లబ్ ఇన్‌చార్జి కృష్ణవేణి, రీజియన్ చైర్మన్ కృష్ణ, జోనల్ చైర్మన్ నంగునూరి శైలజ, అధ్యక్షురాలు డాక్టర్ నార్ల అర్చన పాల్గొన్నారు.

వీణవంక, జూన్ 14: మండల కేంద్రంలోని శివాలయ ఆవరణలో శనివారం వీణవంక వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్‌లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వీణవంకకు చెందిన వోరెం వెంకటయ్య, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి (రిటైర్డ్ ఆర్మీ) ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృష్ణవేణి, అల్లెంకి లచ్చయ్య, జిల్లా ఆఫీసర్‌లతో పాటు క్లబ్ అధ్యక్షులు అయిత స్వాతి, హరిబాబు, ప్రధానకార్యదర్శులు విజయలక్ష్మి, రమేశ్ హాజరయ్యారు.

రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని ఒకరి మృతి

తిమ్మాపూర్,జూన్14: రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిగురుమామిడి మండలం ములుకనూరు గ్రామానికి చెందిన ఎన్ లింగమూర్తి(58) శనివారం అర్ధరాత్రి సమయంలో కొత్తపల్లి స్టేజీ వద్ద రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. దీంతో కిందపడిన ఆయనకు తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. ఎల్ఎండీ పోలీసులు నరేశ్, లక్ష్మీనారాయణ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. ఎల్ఎండీ ఎస్ఐ శ్రీకాంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

17, 18న మండల స్థాయి పోటీలు

కరీంనగర్ రూరల్, జూన్ 14: తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి కరీంనగర్ మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 17, 18 తేదీల్లో కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్నారని మండల విద్యాధికారి కే రవీందర్ మండల క్రీడా కార్యదర్శి ఎం రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం మండల క్రీడా కార్యదర్శి రమేశ్ (9948749943)ను సంప్రదించాలని తెలిపారు.

ప్రైవేట్ స్కూల్ బుక్ స్టోర్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా

తిమ్మాపూర్, జూన్ 14: మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాల సమీపంలో గదిని అద్దెకు తీసుకొని పుస్తకాలు విక్రయిస్తున్న బుక్ స్టోర్ వద్ద ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా చిన్న చిన్న తరగతులకు సైతం రూ. 10వేల వరకు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని మణికంఠ రెడ్డి ఆరోపించారు. ఇంత పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదన్నారు. అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బుక్ స్టోర్‌కు తాళం వేసి నాయకులను పంపించేశారు. కాగా, ఇంత జరుగుతున్నా పలువురు ఎంఈవో శ్రీనివాస్‌కు అనేక సార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడంపై విద్యార్థి సంఘ నాయకులతో పాటు తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేశారు. ధర్నాలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్, నాయకులు మామిడిపల్లి హేమంత్, నూనావత్ శ్రీనివాస్, సందీప్ రెడ్డి, జ్ఞానేశ్వర్, పవన్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

యజమానిని వీడలేక..

- 70 కిమీ ప్రయాణించి తిరిగి వచ్చిన శునకం

యజమాని మల్లయ్యతో శునకం

మానకొండూర్ రూరల్, జూన్ 14: తమపై దాడి చేస్తున్నదనే గ్రామస్తుల అభ్యంతరంతో ఓ వ్యక్తి తాను ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న శునకాన్ని 70 కిలోమీటర్ల దూరంలో వదిలి రాగా, అది తిరిగి అతడిని వెతుక్కుంటూ వచ్చి ఆశ్చర్యపరిచింది. ఈ ఘటన వేగురుపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు, శునకం యజమాని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పున్నం రామమ్మ-మల్లయ్య దంపతులు ఆరేండ్లుగా వారి ఇంటి వెనకాలే పుట్టిన కుక్క పిల్లను ప్రేమగా సాదుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటి వద్ద కొందరు గ్రామస్తులను కరవడం, వారు నానా మాటలు అనడంతో మల్లయ్య దంపతులు విధిలేక శునకాన్ని ఎక్కడనైనా విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నారు. తమ కుమారుడి కారులోని అద్దాలు మూసి వేసి ఈ నెల 7న రామగుండం సమీపంలో దాదాపు 70-80 కిలో మీటర్ల దూరంలో విడిచిపెట్టి వచ్చారు. ఇంట్లో ఉండలేక కరీంనగర్‌కు వెళ్లారు. వారు తిరిగి వచ్చే సరికి దాదాపు ఐదు రోజుల తర్వాత ఇంట్లోనే సదరు శునకం కనిపించింది. దీంతో కన్నీళ్లు పెట్టుకున్న మల్లయ్య దంపతులు దానిని హత్తుకుని, సంతోషం వ్యక్తం చేశారు.

బహుళ జాతి సంస్థల్లో జ్యోతిష్మతి విద్యార్థులకు ఉద్యోగాలు

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు

తిమ్మాపూర్ రూరల్, జూన్ 14 : మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలకు చెందిన 100 మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ, బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు తెలిపారు. కనిష్ఠంగా రూ. 3.50 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.52 లక్షల వార్షిక వేతనంతో ఎన్విడియా, క్యాడన్స్, క్వాల్కమ్, టార్గెట్, ఇన్ఫోసిస్, క్యాప్‌జెమినీ, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి 25 బహుళ జాతి సాంకేతిక సంస్థల్లో ఉద్యోగాలను పొందారని వెల్లడించారు. కరీంనగర్‌లో కళాశాల స్థాపించి 28 సంవత్సరాలు కావస్తున్నదని, న్యాక్, ఎన్‌బీఏ, అటానమస్ స్టేటస్ పొందిన ప్రథమ కళాశాల జ్యోతిష్మతి అని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతే కళాశాల లక్ష్యంగా నిష్ణాతులైన అధ్యాపక బృందంతో విద్య బోధన చేస్తున్నట్లు తెలిపారు. నేటి అవసరాలకు అనుగుణంగా కళాశాలలో స్కాప్-టాస్క్ సహకారంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులో ఉందని, కోడ్ ఉన్నతి, టాస్క్ పర్యవేక్షణలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు వివిధ రకాలైన వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయనతో పాటు కళాశాల కరస్పాండెంట్ సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ టి. అనిల్ కుమార్, డీన్ అకాడమిక్స్ పికే. వైశాలి, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

అల్ఫోర్స్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విద్యార్థినికి పట్టా అందజేస్తున్న ఉమేశ్ కుమార్, నరేందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, జూన్ 14: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 'అల్ఫోర్స్ గ్రాడ్ గాళా -25' పేరుతో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యూ ఉమేశ్ కుమార్, ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డితో కలిసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పాత్రను గూగుల్ సంపూర్ణం చేయదని, వారి విలువను గుర్తించాలని సూచించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నతంగా ఎదగడానికి ప్రతి విద్యార్థిని సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, 25 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తమ కళాశాలలో, విద్యార్థినుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు